ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 20.12.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో యువత నైపుణ్యాలు, పరిజ్ఞానంతో పాటు వారి నిజాయితీపై సైతం ఆధారపడి ఉంటుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. ఉద్యోగ నియామకాల ప్రక్రియ, తీరు రానున్న దశాబ్దాల్లో దేశ భవిష్యత్ ను నిర్ణయిస్తాయని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు.
3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం అస్సాంలోని గువహటిలో లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు.
4. త్వరలో జరగనున్న ICC T20 వరల్డ్ కప్ క్రికెట్ పోటీకి భారత క్రికెట్ నియంత్రణ బోర్డ్ BCCI ఈ రోజు భారత జట్టును ప్రకటించింది.

--------------------------

**PREZ - HYD**

కరుణ, సహనం, పరస్పర గౌరవం, సమిష్టి బాధ్యత వంటి విలువలు గతానికి చెందిన సిద్ధాంతాలే కాకుండా, ఆధునిక ప్రపంచం బలంగా, సౌహార్దంగా ఉండేందుకు అవసరమైన మౌలిక ఆధారాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ రోజు హైదరాబాద్ గచ్చిబౌలి లో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నిర్వహించిన "టైమ్‌లెస్ విజ్డమ్ ఆఫ్ భారత్ – శాంతి, ప్రగతికి మార్గం" అనే జాతీయ సదస్సును ప్రారంభించిన సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడారు. అభివృద్ధి చెందిన భారతదేశం సాధించాలంటే ఆధునిక విద్యకు నైతిక విలువల వివేకం, విచాక్షణను, సృజనాత్మకతకు పర్యావరణ బాధ్యతను అనుసంధానించాలని రాష్ట్రపతి పేర్కొన్నారు.

బ్రహ్మకుమారీలు వంటి ఆధ్యాత్మిక సంస్థలు వేగంగా మారుతున్న, అనిశ్చితితో నిండిన కాలంలో సామాజిక సామరస్యం, నైతిక నాయకత్వం, అంతర్గత ధైర్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముర్ము తెలిపారు. భారతదేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో యువత నైపుణ్యాలు, పరిజ్ఞానం మాత్రమే కాదు, వారి నిజాయితీ, లక్ష్యం గురించి వారికి కల స్పష్టతపైన కూడా ఆధారపడి ఉంటుందని ద్రౌపది ముర్ము అన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి బ్రహ్మకుమారీల రాష్ట్రవ్యాప్త సేవా కార్యక్రమాలైన Values in Education **, డిజిటల్ వెల్‌నెస్, వయోవృద్ధుల సేవ** ప్రాజెక్టులను ప్రారంభించారు. బ్రహ్మకుమారీ సంస్థతో తనకు లోతైన అనుబంధం ఉందని, సమస్త మానవాళికి సరైన మార్గాన్ని చూపే మార్గదర్శక దీపం ఆధ్యాత్మికతేనని రాష్ట్రపతి అన్నారు.

కార్యక్రమంలో భాగంగా ద్రౌపది ముర్ము మొక్కను నాటారు. ఈ సదస్సులో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర మంత్రి డి. సీతక్క, బ్రహ్మకుమారీల ఆధ్యాత్మిక నాయకులు పాల్గొన్నారు.

**DESK**

--------------------------

**VICE - PREZ**

ఉద్యోగులు వ్యక్తిగత పక్షపాతానికీ, రాజకీయాలకు తావు లేకుండా వ్యవహరించాలని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఉద్బోధించారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియ, తీరు రానున్న దశాబ్దాల్లో దేశ భవిష్యత్ ను నిర్ణయిస్తాయని, అందులో ప్రతిభ, సమ్మిళితత్వాలకే పెద్దపీట వేయాలనీ అన్నారు. హైదరాబాద్ లో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్ ల జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో మాట్లాడుతూ... ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత అవసరాన్ని ప్రముఖంగా ప్రసావించారు. శక్తిమంతమైనా, బాధ్యతాయుత వ్యక్తులనే ఎంచుకోవాలనీ అన్నారు. పనితీరు అంచనాలు, విజిలెన్స్ సమీక్షలూ ఎప్పుడో ఒకసారి కాకుండా, నిరంతర ప్రక్రియగా కొనసాగాలన్నారు. వికసిత భారత్ సాధనకు సంస్థాగత స్థిరీకరణ అవసరమని ఉపరాష్ట్రపతి వక్కాణించారు.

**DESK**

--------------------------

**PM – ASSAM VBISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం అస్సాంలోని గువహటిలో లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ విమానాశ్రయం వెలుపల అస్సాం మొదటి ముఖ్యమంత్రి గోపీనాథ్ బోర్డోలోయ్ 80 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. గువహటిలో జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ... గడిచిన 11 సంవత్సరాలలో లక్షల కోట్ల రూపాయలతో వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించి పూర్తి చేశామని అన్నారు.

**S/B – PM MODI**

అస్సాం అభివృద్ధిలో ఈ విమానాశ్రయం ఏర్పాటు మరో కొత్త అధ్యాయమని తెలిపారు. ఇది కేవలం అస్సాంకి మాత్రమే కాకుండా మొత్తం ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి సంబంధించిన వేడుక అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వంలో అస్సాం అభివృద్ధి బ్రహ్మపుత్ర నది ప్రవాహంలా నిరంతరాయంగా జరుగుతోందని అన్నారు.

**S/B – PM MODI**

అస్సాం మొదటి ముఖ్యమంత్రి గోపీనాథ్ బోర్డోలోయ్ అస్సాంకు గర్వకారణమని, ఆయన విగ్రహం ప్రస్తుత, భావి తరాలకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. అస్సాం, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కాంగ్రెస్ అజెండాలో ఎప్పుడూ లేదని విమర్శించారు.ఈ సందర్భంగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ, లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ ప్రారంభం రాష్ట్ర అభివృద్ధి దిశలో ఒక చారిత్రక అడుగు అని అన్నారు.

**NSD**

----------------------------

**Fur. Rev. Eve PM West bengal**

అంతకుముందు పశ్చిమ బెంగాల్‌లోని నదియా జిల్లా రానాఘాట్‌లో సుమారు 3 వేల 200 కోట్ల రూపాయల విలువైన రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. నదియా జిల్లాలోని జాతీయ రహదారి-34లో 66.7 కిలోమీటర్ల పొడవైన బరజగులి-కృష్ణానగర్ విభాగం నాలుగు వరుసల రహదారిని ప్రారంభించారు. అలాగే ఉత్తర 24

పరగణాల జిల్లాలో జాతీయ రహదారి-34లోని 17.6 కిలోమీటర్ల పొడవైన బారాసత్-బరజగులి విభాగం నాలుగు వరుసల రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ....

**S/B – PM MODI**

**NSD**

---------------------------

**MUMBAI - GLOBAL TRADE**

ముంబైలో ఈ రోజు జరిగిన ప్రపంచ హిందూ ఆర్థిక వేదిక 2025 లో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ.. 'వసుధైక కుటుంబకం' అనేది భారతదేశ నాగరికత తత్వమని, దీనిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ నాయకత్వ మార్గదర్శక సూత్రంగా స్వీకరించారని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రజల సహకారంతో రానున్న రెండున్నర సంవత్సరాలలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని అన్నారు.

**S/B PIYUSH GOYAL**

**NSD**

---------------------------

**VAISHNAV - ELECTRONICS**

భారతదేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఎనిమిది నెలల్లోనే 31 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఒక ఆంగ్ల దినపత్రిక కథనాన్ని సామాజిక మాధ్యమంలో పంచుకుంటూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో  భారత్ మొదటి 30 ఎగుమతి వస్తువులలో ఎలెక్ట్రానిక్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ రంగం 38 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ  వృద్ధి ఉద్యోగాల సృష్టికి, నైపుణ్యాభివృద్ధికి, సాంకేతిక బదిలీకి ప్రధాన చోదక శక్తిగా మారుతోందని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**REV. INDIA SQUAD-ICC T20 WORLD CUP:**

త్వరలో జరగనున్న ICC T20 వరల్డ్ కప్ క్రికెట్ పోటీకి భారత క్రికెట్ నియంత్రణ బోర్డ్ (BCCI) ఈ రోజు భారత జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యుల ఈ జట్టుకు సూర్యకుమార యాదవ్ నేతృత్వం వహిస్తారు. ఫిట్ నెస్ సమస్యల కారణంగా వైస్ కెప్టెన్ గా శుభ్ మన్ గిల్ ను తొలగించారు. అక్షర్ పటేల్ మరోసారి వైస్ కెప్టెన్ గా ఎంపికయ్యారు. వికెట్ కీపర్, బ్యాట్స్ మెన్ ఇషాన్ కిషన్ కి మళ్ళీ జట్టులో స్థానం లభించింది. జట్టులో సూర్యకుమార్యాదవ్, అభిషేక శర్మ, సంజు శాంసన్, తిలక్ వర్మ, హార్ధిక్ పాండ్యా, శివమ్ దూబె, అక్సర్ పటేల్, రింకూ సింగ్, జస్ప్రిట్ బుమ్రా, హర్షత్ రాణా, అర్షదీప్ సింగ్, కులదీప్ యాదవ్, వరణ్ చక్రవర్తిస,వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్ ఉంటారు. ICC T20 ప్రపంచ కప్పు పోటీ 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చ్ 8 వ తేదీ వరకు జరుగుతుంది.

**NSD**

**----------------------------**

**G RAM – G BILL -PM**

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాసిన ఒక వ్యాసాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ వ్యాసం వికసిత్ భారత్ గ్రామ్ (G RAM G) బిల్లు యొక్క ఉద్దేశ్యాన్ని స్పష్టంగా వివరిస్తుందని, ఆధునీకరించిన ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ జీవనోపాధిని మార్చడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యమని ప్రధానమంత్రి తన పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

**----------------------------**

**IMD Weather**

రాబోయే 4 రోజుల పాటు పశ్చిమ హిమాలయ ప్రాంతంలో మంచు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రేపు జమ్ము-కశ్మీర్, లడఖ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ హిమపాతం సంభవించవచ్చని తెలిపింది. అదేవిధంగా రేపు ఉదయం వరకు ఢిల్లీ, ఉత్తరాఖండ్, హర్యానా, చండీగఢ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో దట్టమైన

పొగమంచు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈరోజు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో చలి గాలులు వీస్తాయని పేర్కొంది.

**NSD**

---------------------------

**President Droupadi Murmu**

The President of India, Drapudi Murmu emphasized that the values of compassion, tolerance, mutual respect, and collective responsibility are not merely past ideals but essential foundations for a strong and harmonious modern world. Inagurating the National conference organised by Brahmakumaris here today at Gachibowli, Hyderabad on "Timeless wisdom of Bharat" .... Pathway to peace and progress, Murmu highlighted that the vision for a developed India requires a blend of modern education with moral wisdom, and innovation with environmental responsibility. She said that spiritual institutions, like the Brahma Kumaris, play a substantial role in nurturing social harmony, ethical leadership, and inner resilience in an age of rapid change and uncertainty. Droupadi Murmu stressed that the destiny of India will be shaped not only by the skills and knowledge of its youth, but also by their integrity and sense of purpose. Smt Droupadi Murmu launched the Brahma Kumaris State wide Seva projects on Values in Education, Digital welness and Seva with dignity for senior citizens. President said that she has had a deep connection with the Brahma Kumaris Institution. She said that spirituality is the guiding light which can show the right path to the entire humanity. Murmub sappled a plant on the occasion. Governor of Telangana, Jishnu Dev Varma, State minister D.Seetakka and Brahmakumaris Spiritual leaders took part in the conference.

**MSM/RNU/HYD**

**DAY- IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast snowfall over Western Himalayan region for the next 4 days. IMD said that heavy snowfall is expected at isolated places over Jammu - Kashmir and Ladakh tomorrow. The Met Department also said that dense to very dense fog conditions are likely to prevail over Delhi, Uttarakhand, Haryana,

Chandigarh, West Uttar Pradesh, north Madhya Pradesh and Bihar till tomorrow morning. The weather agency also predicted cold wave conditions in Telangana and Interior Karnataka today. Meanwhile, the air quality in Delhi-NCR continues to remain in the very poor category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 396 as of 1 PM today.

**DRISHTI/ADITYA/1355**

**GAURAV** **EP-I**

**20.12.2025**

**REV. PM ASSAM VISIT**

Prime Minister Narendra Modi inaugurated the new terminal building of the Lokapriya Gopinath Bardoloi International Airport in Guwahati, Assam this afternoon. He also unveiled an 80-foot statue of Assam's first Chief Minister, Gopinath Bardoloi, outside the new terminal of the airport named after him. **Spread over nearly 1.4 lakh square metres, the New Terminal Building is designed to handle up to 1.3 crore passengers annually. The New Terminal Building draws inspiration from Assam's biodiversity and cultural heritage, under the theme Bamboo Orchids.** Addressing a public gathering in Guwahati, **he said that during the last 11 years, several mega and historic infrastructure projects worth several lakh crore rupees have been initiated and completed in the state. The Prime Minister said that the Centre prioritises Assam under the Act East Policy and that the state will be an engine for Viksit Bharat.** He said, today a new chapter is being added to the development of Assam and it is a celebration of the development of the entire North East, not just Assam. Mr. Modi said development under BJP's double-engine government flows unabated in Assam, just like the flow of the mighty Brahmaputra river. He said, Assam's first Chief Minister, Gopinath Bardoloi, was the state's pride, and his statue will inspire current and future generations. He alleged that the development of Assam and the Northeast was never part of the Congress agenda. Speaking on the occasion, Assam Chief Minister Himanta Biswa Sarma said that the inauguration of the new terminal at Lokpriya Gopinath Bordoloi International Airport is a historic step in the direction of state's development. Mr. Sarma said this airport will not only strengthen

Assam but will also give fresh momentum to connectivity, tourism, and economic growth across the entire North-East.
**The Prime Minister led a roadshow towards the BJP headquarters in the city and interacted with party workers.**
**Tomorrow, the Prime Minister will interact with 25 school students in his programme Pariksha Pe Charcha while sailing on the Brahmaputra River aboard a cruise ship. After that, Mr. Modi will visit the newly constructed Swahid Smarak Kshetra in the city, built in memory of the 860 martyrs of the Assam Movement. The Prime Minister will also perform Bhumi Pujan of the 12,000 crore rupees Ammonia-Urea fertiliser project. He will also address a public meeting at Namrup. The Prime Minister arrived in Guwahati this afternoon on a two-day visit to Assam.**
**PTI/ANI/IANS/Aminul /Guwahati/MAIL/1759 HRS**

**GAURAV** **EP-I**

**20.12.2025**

**FUR. REV. EVE PM-WEST BENGAL**

Prime Minister Narendra Modi laid the foundation stone and inaugurated two National Highway projects worth around 3,200 crore rupees at Ranaghat in Nadia district of West Bengal. The Prime Minister inaugurated the 66.7 km-long four-laning of the Barajaguli-Krishnanagar section of National Highway-34 in the Nadia district. He also laid the foundation stone for the four-laning of the 17.6 km-long Barasat-Barajaguli section of National Highway-34 in North 24 Parganas district of the state.

The projects will serve as a vital connecting link between Kolkata and Siliguri. They will help to reduce travel time by approximately two hours, ensuring faster and smoother movement of vehicles. The projects will also boost the economic growth in the region and will provide impetus to the growth of tourism across the region.

Addressing a Parivartan Sankalpa Sabha at Taherpur in Nadia district over the phone from Kolkata today, the Prime Minister alleged that corruption, nepotism and appeasement of the ruling dispensation have prevented development in the state. Mr. Modi said that the BJP had no objection to political opposition but accused the Trinamool Congress-led state

government of obstructing development. He alleged that the Mamata Banerjee-led party is opposing the ongoing SIR exercise to save infiltrators from getting identified.
Earlier, dense fog at the venue prevented the Prime Minister's helicopter from landing at the makeshift helipad there and forced him to return to the Kolkata airport. **A report:**

**V/C-KALYAN LAHA**

***Prime Minister Narendra Modi referred to the national song Vande Mataram and said for nation building for a Vikshit Bharat in the 21st century this song is the rashtra mantra. While addressing the Parivartan Sankalp Sabha, he said Trinamool Congress can protest against BJP but it should not hinder the process of development in West Bengal. Prime Minister said Bengal and Bengali language enriched the culture of India and the centre is committed to the development of West Bengal. He also mentioned the name of Sri Chaitanya Mahaprabhu who belonged to Nadia and one of the pioneers of Bhakti movement in the medieval time in India. Prime Minister paid his respect to Harichand Thakur and Guruchand Thakur, 19th century social reformers from Bengal and founders of the Matua movement. Kalyan Laha, Akashvani News Kolkata.<><>***

**CB/PTI/ANI/Kalyan Laha, Kolkata/MAIL/1636 HRS.**

**GAURAV::MEENU EP-I 20.12.2025**
**MUMBAI-GLOBAL TRADE**

Union Commerce and Industry Minister Piyush Goyal attended the World Hindu Economic Forum 2025 in Mumbai today. He said that Vasudhaiva Kutumbakam is India's civilizational ethos, which Prime Minister Narendra Modi has embraced as a guiding principle of global leadership. Speaking at a key session titled Establishing Brand Bharat: Competitiveness in Global Trade, he said that India's progress is not just a story of economic growth, but also of a transformation in values and mindset. He noted that policy reforms, new labour codes, digital innovation, and rising exports have strengthened India's position as a trusted global partner, laying the foundation for the country's journey towards becoming a developed nation. The World Hindu Economic Forum 2025 brought together policymakers, industry leaders, entrepreneurs and thinkers from

India and abroad, focusing on sustainable growth, ethical governance and innovation-driven development aligned with India's civilizational values.

**<> C. PRARTHANA, MADHURI PANGE, MUMBAI,MAIL,1715 HRS.**

**VAISHNAW-ELECTRONICS**

Electronics and Information Technology Minister Ashwini Vaishnaw today asserted that India's electronics exports reached 31 billion dollar in the first eight months in this financial year. Sharing an article of an English daily in a social media post, the Minister said that the sector is the fastest-growing among India's top 30 export items in the current fiscal year (FY26), showing a 38 percent year-on-year growth. He said that this growth is driving jobs, skilling and technology transfer.

**PRIYA/1508 HRS**

**GAURAV** **EP II**
**20.12.25**

**REV. INDIA SQUAD-ICC T20 WORLD CUP**

The Board of Control for Cricket in India (BCCI) announced a 15-man squad for the upcoming ICC T20 World Cup today. Suryakumar Yadav will be leading the T20 World Cup squad. Shubman Gill has been removed from vice-captaincy and dropped from the squad amid fitness and form concerns. Axar Patel has got back the deputy duties. Wicketkeeper-batter Ishan Kishan returns to the side as a second wicketkeeper-batter choice. Sanju Samson and Abhishek Sharma have been sealed as the opening pair for Team India, with Rinku Singh also making a comeback. Tilak Varma, pace all-rounders Hardik Pandya, Shivam Dube, spin all-rounders Axar, Washington Sundar and Rinku Singh give a lot of firepower and depth to the Indian middle-order. Kuldeep Yadav is the specialist spinner with Varun Chakravarthy, while Jasprit Bumrah leads the pace bowling attack featuring Arshdeep Singh and Harshit Rana. India's squad for T20 World Cup 2026 include: Suryakumar Yadav, Abhishek Sharma, Sanju Samson, Tilak Varma, Hardik Pandya, Shivam Dube, Axar Patel, Rinku Singh, Jasprit Bumrah, Harshit Rana, Arshdeep Singh, Kuldeep Yadav, Varun Chakaravarthy,

Washington Sundar, and Ishan Kishan. **ICC T20 World Cup begins from 7 February to 8 March 2026.**

**GAURAV** **EP-I**
**20-12-2025**

**PM-SHIVRAJ ARTICLE**

Prime Minister Narendra Modi today shared an article by Union Minister Shivraj Singh Chauhan highlighting the intent of the Viksit Bharat G RAM G Bill. In the social media post, Mr Modi said that the bill aims to transform rural livelihoods through a modernised employment guarantee framework. He added that Mr Chouhan explains that the bill focuses on strengthening worker security while improving farm productivity, embedding local planning, converging welfare schemes and enhancing frontline capacity. The Prime Minister underlined that the bill is not a rollback of social welfare but a renewal of it, aligned with the vision of a developed and self-reliant rural India.

**ISHANI/1558 HRS**